ADMISSIONS ARE IN PROGRESS 2024-25

Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.

Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations

INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 73 | శుక్రవారం 14-03-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

## 15 నుంచి ఒంటిపూట బడులు

**హైదరాబాద్,మార్చి13:**
తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 9గంటల



నుంచే భానుడి తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. దీంతో ఇళ్ల నుంచి బయటకు రావటానికి జనం జంకుతున్నారు. రాబోయే రోజుల్లో తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నది. ఈ క్రమంలో ప్రభుత్వం పాఠశాలల సమయంపై కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ క్రమంలో హాఫ్‌డే స్కూల్స్‌పై అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని ఆదేశించింది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటలకు మాత్రమే పాఠశాలలు కొనసాగుతాయని పేర్కొంది. ఆ తర్వాత పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం అందిస్తారని చెప్పింది. ప్రాథమిక, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలకు హాఫ్ డే ఉంటుందని.. ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇక పదో తరగతి వార్షిక పరీక్షలు జరిగే పాఠశాల్లో మాత్రం తరగతులు మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తాయని పేర్కొంది. ఈ మేరకు పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, జిల్లా విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులను తెలియజేయడంతో పాటు అమలును స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్ట్ ఆదేశించారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు
# ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్

### జగదీశ్ రెడ్డి తీరుపై మండిపడ్డ మంత్రులు
### దళిత స్పీకర్‌ను అవమానించడం దారుణమన్న సీతక్క
### ఎథిక్స్ కమిటీకి అప్పగించాలని డిమాండ్

**హైదరాబాద్,మార్చి 13:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి శాసనసభ నుంచి సస్పెండ్ అయ్యారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. సస్పెండ్ అయిన సభ్యుడిని సభ నుంచి బయటకు పంపాలని స్పీకర్ ఆదేశించారు. కాగా.. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభలో గందరగోళం సృష్టించాయి. 'మీరు మేము ఎన్నుకుంటేనే స్పీకర్ అయ్యారు. సభ మీ ఒక్కరిదీ కాదు – సభ అందరదీ' అని స్పీకర్‌ను ఉద్దేశించి జగదీష్ రెడ్డి అన్నారు. దీనిపై కాంగ్రెస్ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతకుముందు జగదీష్ వ్యాఖ్యలపై శాసనసభలో వాడీవేడీ చర్చ జరిగింది. సభ లోపల, బయట స్పీకర్ నిర్ణయాన్ని ప్రశ్నించే అధికారం ఎవరికీ లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఏకవచనంతో స్పీకర్‌పై మాట్లాడటం బాధాకరమన్నారు. స్పీకర్‌ను అవమానించకుండా ఆదర్శంగా నిర్ణయం తీసుకోవాలని మంత్రి కోరారు. ఈ అంశాన్ని ఎథిక్స్ కమిటీకి అప్పగించాలని.. అప్పటి వరకు ఈ సేషన్ మొత్తం ఆ సభ్యున్ని సస్పెండ్ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఈరోజు సభ్యుడు మాట్లాడిన భాష అత్యంత అవమానకరమన్నారు. ఒక దళితజాతి బిడ్డ స్పీకర్‌గా మాట్లాడటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని.. స్పీకర్‌ను టార్గెట్ చేయడం బాధాకరమన్నారు. ఆ సభ్యుని సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. జగదీష్ రెడ్డి మాట్లాడిన తీరు జుగుప్సాకరంగా ఉందన్నారు. బలహీన వర్గాలు ఇప్పుడిప్పుడే ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం వచ్చాక... బీఆర్ఎస్ అడిగినన్ని సార్లు అవకాశం ఇచ్చారన్నారు. జగదీష్ రెడ్డి అత్యంత అవమానకరంగా మాట్లాడారని మండిపడ్డారు. మీకు మీకు అని మాట్లాడడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. గవర్నర్‌ను పట్టుకుని కాంగ్రెస్ కార్యకర్త అని ఎలా అంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో గవర్నర్ మాట్లాడింది.. తమ ప్రభుత్వ విధానం అని కేసీఆర్ సభలో చెప్పలేదా అని నిలదీశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్‌ను దారుణంగా అవమానించారన్నారు. జగదీష్ రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలని స్పీకర్‌ను కోరుతున్నాని మంత్రి సీతక్క తెలిపారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. టీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు గవర్నర్ ప్రసంగం సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌లను సస్పెండ్ చేశారన్నారు. పార్లమెంట్‌లో టీఎంసీ సభ్యుడు ప్రవర్తన సరిగా లేనందున సస్పెండ్ చేశారని గుర్తుచేశారు. జగదీష్ రెడ్డిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, ఎథిక్స్ కమిటీకి రెఫర్ చేయాలని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. సభ్యులు చర్చ అనంతరం జగదీష్ రెడ్డిని సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు.అయితే సభలో మాట్లాడే అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరగా.. అందుకు



స్పీకర్ అనుమతి ఇవ్వక పోవడంతో ఆ పార్టీ ఎమ్మెల్యేలను సభ నుంచి బయటకు వచ్చేశారు. సస్పెండ్ అనంతరం బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో కూర్చున్న జగదీష్ రెడ్డిని అసెంబ్లీ ప్రాంగణం నుంచి బయటకు వెళ్లాలని చీఫ్ మార్షల్ కోరారు. అయితే సభా వ్యవహారాల నుంచి మాత్రమే సస్పెండ్ చేశారని చీఫ్ మార్షల్‌తో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు వాదించారు. ఏ రూల్ ప్రకారం బయటికి పంపాలని చూస్తున్నారని అడిగి రావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే చెప్పారు. దీంతో చీఫ్ మార్షల్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.

## ఛత్తీస్‌ఘడ్‌లో మావోలకు ఎదురుదెబ్బ

### పోలీసులకు లొంగిపోయిన 17మంది మావోలు



**బీజాపూర్,మార్చి13:**
ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో 17మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో 9మందిపై రూ.24లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. సీఆర్‌పీఎఫ్ పోలీసుల ఎదుట లొంగిపోయిన వారిలో మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు దినేష్ మొడియం (36), అతడి భార్య జ్యోతి తాటి అలియాస్ కళా మొడియం (32) ఉన్నట్లు తెలిపారు. దినేష్ తలపై రూ.8లక్షలు, జ్యోతిపై రూ.5లక్షల చొప్పున రివార్డు ఉన్నట్లు బీజాపూర్ సీనియర్ ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. అలాగే, ఏరియా కమిటీ సభ్యులు దుడ్ల కరంపై రూ.5లక్షలు, మరో ఆరుగురి తలలపై రూ.లక్ష చొప్పున రివార్డు ఉందన్నారు. వీరందరూ గంగలూరు ఏరియా కమిటీలో వివిధ హోదాల్లో చురుగ్గా ఉన్నవారేనన్నారు. వీరి లొంగుబాటు వెనుక డిస్టిక్ట్ రిజర్వ్ గార్డు, బస్తర్గ ÷టైర్స్, స్పెషల్ టాస్క్ ఫోర్స్, సీఆర్‌పీఎఫ్, కోబ్రా దళాలు కీలక పాత్ర పోషించినట్లు ఎస్పీ వివరించారు. సైద్ధాంతిక లోపాలు, అమాయక గిరిజనుల పట్ల కొందరు సీనియర్లు దోపిడీకి పాల్పడటం వంటి చర్యలతో కలత చెందడం, భద్రతా బలగాల ప్రభావం పెరిగిన నేపథ్యంలో వీరంతా లొంగిపోయినట్లు బీజాపూర్ సీనియర్ ఎస్పీ తెలిపారు. అలాగే, గ్రామాల్లో అభివృద్ధి కోసం తాము చేపట్టిన నియా నెల్లనార్' (యువర్ గుడ్ విలేజ్) అనే పథకం పట్ల ఆకర్షితులయ్యారన్నారు. లొంగిపోయిన వారికి రూ. 25వేలు చొప్పున సహాయం అందించామని.. ప్రధాన స్రవంతిలోకి చేర్చేందుకు ప్రభుత్వ విధానం ప్రకారం వారికి పునరావాసం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. గతేడాది బస్తర్‌లో 792మంది మావోయిస్టులు లొంగిపోగా.. ఈ ఏడాదిలో ఇప్పటివరకు బీజాపూర్ జిల్లాలో 65మంది లొంగిపోయారు.

# తెలంగాణ రైజింగ్‌కు మద్దతుగా నిలవండి..

### జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి



**న్యూఢిల్లీ,మార్చి13:**
రాబోయే 25 సంవత్సరాల్లో తెలంగాణను సమున్నతంగా నిలిపేందుకు తమ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు మద్దతుగా నిలవాలని విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి గురువారం కలిశారు. ఈసందర్భంగా 2025 సంవత్సరంలో హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అంతర్జాతీయ కార్యక్రమాలైన మిస్ వరల్డ్, గ్లోబల్ డీప్ టెక్ సదస్సు, భారత్ సమ్మిట్, యానిమేషన్ గేమింగ్, వీఎఫ్ఎక్స్‌తో పాటు వినోద పరిశ్రమలో తెలంగాణ బలాన్ని చాటే ఇండియా జాయ్ వివరాలను కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ఈ కార్యక్ర మాల నిర్వహణ ద్వారా తెలంగాణ రైజింగ్‌ను ప్రోత్సహించేందుకు మద్దతు ఇవ్వాలని కేంద్ర మంత్రి జైశంకర్‌ను సీఎం కోరారు. తెలంగాణ రైజింగ్‌ను విదేశాల్లో భారత్ కార్యక్రమా ల్లోనూ ప్రచారం చేయాలని, దౌత్య, లాజిస్టిక్ సహాయంతో హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమాల విజయవం తానికి సహకరించాలని కేంద్ర మంత్రి జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఉందని, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమైన హైదరాబాద్‌లో చేపట్టే కార్యక్రమాలకు తమ మంత్రిత్వ శాఖ మద్దతుగా నిలుస్తుందని కేంద్ర మంత్రి జైశంకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేశారు. కార్యక్రమంలో విదేశీ వ్యవహారాల శాఖ మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్, నాగర్ కర్నూలు, భువనగిరి లోక్‌సభ సభ్యులు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## ఆమ్ ఆద్మీకి వరుస షాక్‌లు

### మనీష్ సిసోదియా, సత్యేందర్‌లపై ఎఫ్ఐఆర్ నమోదు
### రాష్ట్రపతి అనుమతి ఇచ్చినట్లు సమాచారం



**న్యూఢిల్లీ,మార్చి13:**ఆమ్ ఆద్మీ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. తాజాగా ఆ పార్టీకి చెందిన ఇద్దరు కీలక నేతలపై కేసుల నమోదుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అనుమతి ఇచ్చినట్లు సమాచారం. దిల్లీలోని పాఠశాలల్లో తరగతి గదుల నిర్మాణంలో రూ.1300 కోట్ల మేర కుంభకోణం జరిగిందనే ఆరోపణలపై మనీష్ సిసోదియా, సత్యేందర్‌లపై ఎఫ్ఐఆర్ నమోదుకు రాష్ట్రపతి అనుమతి ఇచ్చినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. దిల్లీలోని ప్రభుత్వ పాఠశాలల్లో పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంట్ 2400 తరగతి గదుల నిర్మాణంలో స్పష్టమైన అవకతవకలు ఉన్నట్లు కేంద్ర విజిలెన్స్ కమిషన్(సీవీసీ) 2020 ఫిబ్రవరి 17న ఓ నివేదికలో పేర్కొంది. ఈ క్రమంలోనే 2022లో దిల్లీ ప్రభుత్వ విజిలెన్స్ డైరెక్టరేట్ ఈ కుంభకోణం ఆరోపణలపై దర్యాప్తునకు సిఫారసు చేస్తూ ప్రధాన కార్యదర్శికి నివేదికను సమర్పించింది. ఈ నేపథ్యంలో కేజీవ్రాల్ హయాంలో మంత్రులుగా ఉన్న వీరిద్దరిపైనా ఎఫ్ఐఆర్ నమోదుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపినట్లు సమాచారం. గతంలో మద్యం విధానం కేసులో సిసోదియా, మనీలాండరింగ్ కేసులో సత్యేందర్ జైన్ అరెస్టయ్యి ఆ తర్వాత బెయిల్‌పై విడుదలైన విషయం తెలిసిందే.

## తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీలు ఏకగ్రీవం

### ఎట్టకేలకు చట్టసభలోకి దాసోజు శ్రవణ్

**హైదరాబాద్,మార్చి13:** తెలంగాణలో ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నిక ఏకగ్రీవమైంది. ఐదు స్థానాలకు 5 నామినేషన్లు మాత్రమే దాఖలు కావడంతో ఏకగ్రీవమైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్‌నాయక్, భారాస నుంచి దాసోజు శ్రవణ్, సీపీఐ



నుంచి నెల్లికంటి సత్యం ఎన్నికయ్యారు. వీరు కాకుండా ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లు నిబంధనల మేరకు లేకపోవడంతో రిటర్నింగ్ అధికారి వాటిని తిరస్కరించారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు గురువారం సాయంత్రం 5గంటలకు ముగిసింది. దీంతో ఐదుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. దాసోజు శ్రవణ్





ఎట్టకేలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం దక్కించుకున్నారు. గతంలో గవర్నర్ కోటాలో దాఓజును నామినేట్ చేసినా ఆనాటి గవర్నర్ తమిళసై తిరస్కరించడంతో ఆయన అవకాశం కోల్పోయారు.

# డఫోడిల్స్ (సి.బి.ఎస్.ఈ ) పాఠశాలలో అంబరాన్నంటిన హెూలీ సంబరాలు

**జీవితాల్లో ఆనందాన్ని నింపడమే హెూలీ పండుగ ప్రత్యేకత**

**సంప్రదాయ పద్ధతుల్లో హెూళి జరుపుకుందామని**

**డఫోడిల్స్ (సి.బి.ఎస్.ఈ ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ పిలుపు!**





**తొలిసమయం నర్సంపేట మార్చి 13**
జీవితాల్లో ఆనందాన్ని నింపడమే హెూలీ పండుగ ప్రత్యేకత అని డఫోడిల్స్ (సి.బి.ఎస్.ఈ ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ అన్నారు. గురువారం నర్సంపేట పట్టణానికి చెందిన డఫోడిల్స్ సి.బి.యస్.ఈ పాఠశాలలో ఘనంగా ముందస్తుగా హెూలీ వేసుకులను కరస్పాండెంట్ చింతల నరెందర్ ఆదేశాల అనుసరం పాఠశాల ఇంచార్జ్ శశికల ఆధ్వర్యంలో అంబరాన్నంటిన హెూలీ సంబరాలు చిన్నారులు తమ స్నేహితులు, ఉపాధ్యాయులకు రంగులను చల్లుతూ ఒకరికి ఒకరు హెూలి శుభాకాంక్షలు తెలుపుకుంటూ తమ స్వచ్ఛమైన మనస్సుతో ఆనంద తన్మయత్వం చెందారు. చిరునవ్వులను చిందిస్తూ రంగేళిని ఎంతో ఉత్సాహంగా కేరింతల నడుమ జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ మాట్లాడుతూ.. రంగులతో ఆడుకుంటూ ఆనందించే ఏకైక పండుగ హెూలీ అని హెూలీ పండుగను కాముని దహనం అని కూడా అంటారని, హెూలి పండుగ దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగలలో ఇది ఒకటి అన్నారు. ఈ పండుగ సత్యయుగం నాటి నుంచి జరుపుకుంటున్నారంటూ, హిందు పురాణాల ప్రకారం హెూలీ అనగా అగ్నితో పునీతమైనదంటూ మనలోని చెడు కోరికలను దహింప చేసుకొని, సమాజ హితాన్ని కోరుతూ మతసామరస్యాన్ని పెంపొందింప జేసుకోవాలంటూ,అనారోగ్యం కలిగించే రసాయానిక రంగులు చల్లుకోవద్దని , సహజ సిద్ధమైన పసుపు, కుంకుమ రంగులను చల్లుకోని సంప్రదాయ పద్ధతుల్లో హెూళి జరుపుకుందామని పిలుపునిస్తూ. హెూలీ పండుగ ఐక్యతకు ప్రతీక అని పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించి అందరికి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ , ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**తొలిసమయం, కొత్తగూడెం మార్చి 13 :**
నూతనంగా బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ సుజాత ను గురువారం మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు ఆమెకు పూల బొకేలు అందించి శాలువాలు కప్పి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగూడెం మున్సిపల్ సమస్యలను వివరిస్తూ వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లో కోతులు, కుక్కల బెడద తీవ్రంగా ఉందని, తక్షణం వాటిని పట్టించి సుదూరంగా విడిచి పెట్టించాలని, రాజీవ్ పార్క్ లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాన్నారు. రానున్న తీవ్ర ఎండాకాలం దృష్టిలో ఉంచుకుని మున్సిపాలిటీలో అన్ని బస్తీలలో వార్డులలో మంచినీటి సమస్య ప్రజలకు రాకుండా చూడాలని, కిన్నెరసాని మంచినీళ్లను ప్రతిరోజు టైం ప్రకారంగా ప్రజలను అందించేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. నిధులు మంజూరు చేసి పెండింగ్ లో ఉన్న వివిధ వార్డుల్లో రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చేపట్టాలని, అన్ని వార్డులు బస్తీలలో ఇంటి నెంబర్లతో కూడిన నేమ్ బోర్డులు, కరెంటు పోల్స్, ప్రమాద భరితంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ల తొలగింపు తదితర సమస్యలను పరిష్కరించి కొత్తగూడం మునిసిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని చెప్పారు. సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి ఇచ్చిన మున్సిపల్ కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్, సెంటర్ రైల్వే బోర్డు మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రావి రాంబాబు, మాజీ కౌన్సిలర్లు బాలిశెట్టి సత్యభామ, మసూద్, పరమేష్ యాదవ్, తలుగు అనిల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు , బాలిశెట్టి సుందర్ రాజ్, పీతాంబరం, బాలప్రసాద్, సుందర్ లాల్ కోరి, పల్లపు వెంకటేశ్వర్లు, బోసు, బండి రాజు గౌడ్, పాసి, జానీ పాషా, వాణి రెడ్డి, హైమావతి, పల్లపు వెంకటేశ్వర్లు, అమడగాని జయప్రకాశ్, హరి, రాజేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.



## నిజాయితీ చాటుకున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ పాషా



**తొలిసమయం, కొత్తగూడెం మార్చి 13 :**
విధి నిర్వహణలో ఉన్న పోలీసు మానవత్వంతో పాటు నిజాయితీని చాటుకున్నారు. ట్రాఫిక్ కానిస్టబుల్ పాషా కు మంగళవారం విద్యానగర్ యూనియన్ బ్యాంక్ వద్ద రోడ్ పై డబ్బులు దొరికాయి. ఆ డబ్బులు ఎవరివనే కోణంలో చుట్టుపక్కల వారిని విచారిస్తున్న క్రమంలో విద్యానగర్ కు చెందిన కుమారస్వామి 9వేలు డ్రా చేసుకుని వెళ్తుండగా డబ్బులు పోగొట్టుకున్నట్టు చెప్పగా అతను చెప్పిన వివరాలు నిర్ధారణ చేసుకుని గురువారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై మదార్ సాబ్ చేతుల మీదుగా ఆయనకు డబ్బులు తిరిగి అందచేశారు. పోగొట్టుకున్న డబ్బులు అందుకున్న కుమారస్వామి ఉద్వేగభరితంగా మాట్లాడుతు ట్రాఫిక్ కానిస్టేబుల్ పాషా కు కృతజ్ఞతలు తెలిపారు. అక్కడే ఉన్న పలువురు ట్రాఫిక్ పోలీసుల నిజాయితీని మెచ్చుకుని ఆయన అభినంధనలు తెలిపారు.

## ట్రాపిక్ ఎస్సై నరేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మోదుగు జోగారావు



**తొలిసమయం, కొత్తగూడెం మార్చి 13 :**
కొత్తగూడెం ట్రాపిక్ ఎస్సైగా విధులు నిర్వహిస్తూ, అభివృద్ధి చెందుతున్న ద్వితీయ శ్రేణి పట్టణంలో ఎలాంటి ట్రాపిక్ సమస్యలు లేకుండా, ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించే విధంగా, ప్రతి వాహనదారులకు అవగాహన కల్పించడమే కాక పేదలు, అనాధ పిల్లల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేస్తూ మన్ననలు, అధికారుల ప్రశంసలు పొందుతున్న ఎస్సై నరేష్ ను డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ కో ఆర్డినేటర్ మోదుగు జోగారావు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో కలిసి పూల బొకే ఇచ్చి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.

**ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని**

# విజయవంతం చేయండి

**ఎస్ఎఫ్ఐ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు బానోతు. లక్ష్మణ్ నాయక్**

**పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ**



**తొలిసమయం గూడూరు మార్చి 13**
మార్చి 23వ తేదీన జరిగే ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం హనుమకొండ కాళోజి కళాక్షేత్రంలో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్ అన్నారు. గూడూరు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ నాయకులు అనేక ఉద్యమాల్లో పాల్గొని అక్రమ కేసులను ఎదుర్కొంటున్నారన్నారు గతంలో ఎస్ఎఫ్ఐ లో పనిచేసిన వారందరూ సమ్మేళనంగా ఏర్పడడం శుభ పరిణామం అని తెలిపారు. స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో ఏర్పడ్డ ఎస్ఎఫ్ఐ సంఘంలో విద్యార్థుల సమస్యల కోసం గూడూరులో ఎస్ఎఫ్ఐ నాయకులు పెద్ద ఎత్తున ఉద్యమించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎస్ఎఫ్ఐ మాజీ కార్యదర్శి బానోతు రాజన్ గూడూరు మండల మాజీ కార్యదర్శి మంగ మహేందర్, మండల మాజీ అధ్యక్షులు బట్టు సురేందర్ బోడ వీరన్న, వీరన్న అశోక్ జిల్లా కార్యదర్శి పుట్ట మధు సురేష్ పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా పై అవగాహన

**స్వయంకృషి మండల మహిళ సమైక్య ఆధ్వర్యంలో**

**తొలి సమయం దంతాలపల్లి మార్చి 13**



దంతాలపల్లి మండల కేంద్రంలో స్వయంకృషి మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో, అధ్యక్షురాలు అంకం లావణ్య అధ్యక్షతన మానవ అక్రమ రవాణా లైంగిక వ్యాపారం సైబర్ ఆధారిత అక్రమ రవాణా వంటి అంశాలపై జెండర్ కమిటీ సభ్యులకు వివో ఏ లకు డి ఆర్ డి ఓ ఆదేశాను సారం శిక్షణ ఇవ్వడం జరిగినది. టి వో టి లుగా మమత, సిహెచ్ సంజీ వరావు ఎ పి ఎం శిక్షణ ఇవ్వడం జరిగినది. శిక్షణలో భాగంగా ఏ రకమైన అక్రమ రవాణా, సైబర్ నేరాలు జరుగుతాయో మహిళలు అప్రమత్తంగా ఉండాలని సంజీవరావు వివరించడం జరిగినది. అవయవాల మార్పిడి దోపిడి వంటి అనైతిక వ్యవహారాలకు మహిళలు గురికాకూడదని గడ్డం శ్రీనివాస్ డిపిఎం ఐబి తెలిపారు. ఇలాంటి చట్ట విరుద్ధమైన కార్యక్రమాలు చేసిన యెడల ఎలాంటి శిక్షలు ఉంటాయో సెక్షన్ల గురించి టి ఓ టి మమత తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య పాలకవర్గం, సిబ్బంది, అన్ని గ్రామాల నుండి వివో అధ్యక్షులు, జెండర్ కమిటీ సభ్యులు, వి వో ఏలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమరు గొమ్ముల సుధాకర్ రావు ప్రథమ వర్ధంతి

**తొర్రూరు తొలి సమయం మార్చి 13**



తొర్రూర్ పట్టణ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీనివాస్ మరియు సుధాకర్ రావు గారి ప్రియ శిష్యులు పల్లె యాకన్న రాజు ఆధ్వర్యంలో మహా అన్నదాన వితరణ కార్యక్రమం తొర్రూర్ పట్టణ కేంద్రంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ పొనుగ%శీ%టి సోమేశ్వరరావు మాజీ జెడ్పిటిసి జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్, తొర్రూరు మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, కేతిరెడ్డి నరసింహారెడ్డి,యాదగిరిరావు, సుధీర్, తొర్రూరు పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు రాయిశెట్టి ఉపేందర్ ,తొర్రూర్ మండల మరియు పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి లు నలమాస ప్రమోద్, కుర్ర శ్రీనివాస్, పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, మాజీ కోఆప్షన్, అంకుష్, చెకిలేల మణిరాజు, రాయిశెట్టి వెంకన్న, పల్లె సర్వయ్యా ,జనార్ధన్ రాజు, వెంకటరెడ్డి లీగల, తూర్పాటి రవి, మాడుగుల పూలమ్మ, గూగులోత్ శంకర్ ,నిమ్మల శేఖర్ ,మురళి, గుగులోత్ రమేష్,గుంజి రవి,దరావత్ అరుణ్,%ఎం% మాలిక్,రాజు, దీ కొండ శ్రీనివాస్, తొర్రూరు పట్టణ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్రం రాజు,మరియు సుధాకర్ రావు గారి ఆత్మీయ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# ధనియాకుల హనుమంతరావుకు పితృవియోగం




**తొలిసమయం, ఇల్లందుమార్చి, 13.**

కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన కొండాయి గూడెం పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు తండ్రిగారైన ధనియాకుల వీరయ్య గారు బుధవారం సాయంత్రం ఆకస్మికంగా గుండెపోటుతో మరణించారు. తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, టిపిసిసి నెంబర్ పుచ్చకాయల వీరభద్రం గురువారం భౌతికకాయానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి తదనంతరం జరిగిన అంత్యక్రియలలో మల్లి బాబు యాదవ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు. కన్న తండ్రి లేని లోటు తీర్చలేనిదని, వీరయ్య గారు చాలా సౌమ్యు లని, గ్రామంలో ఇప్పటివరకు ఎవరితో తగవు అనే విషయం తెలియదని అలాంటి వ్యక్తి లేని కుటుంబం చాలా దురదృష్టకరమని, ఆ బాధను ఎవరు పూడ్చలేదని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కొండబాల కోటేశ్వరరావు,దూళిపాల నాగేశ్వరావు, మండల మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి దమ్మాలపాటి సత్యం, భూక్య నాగేంద్రబాబు షేక్ ఫతేమహమ్మద్, మద్దినేని రమేష్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు బానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, దొడ్ల మల్లేశం, పాటిబండ్ల ప్రసాద్ చల్ల మల్లయ్య బండి లక్ష్మీనర్సు అంతోటి అచ్చయ్య, తోటకూరి శివయ్య, వడియాల కృష్ణారెడ్డి, మూడు కృష్ణప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



**తొలి సమయం తొర్రూరు మార్చి 13**

తొర్రూరు మండల కేంద్రంలోని నాంచారి మదూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు పాఠశాల లో విద్యార్థులు ఉపాధ్యాయులైన వేల స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ప్రధానోపాధ్యాయులుగా ఎంఈఓ గా ఉపాధ్యాయులుగా ఇతర విద్యార్థులు చేశారు ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ రవీందర్ సమత రవీందర్ యాకుబ్బి వీణ పాఠశాల సిబ్బంది కళ్యాణి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# బిఆర్ఎస్ నేతల మాటలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు

**నాయిని రాజేందర్ ని విమర్శించే నైతిక అర్హత మీకు లేదు**

**సుదీర్గ రాజకీయ పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీలో ప్రజల పక్షాన నిలిచిన నాయకుడు నాయిని**

**ఉద్యమాల పేరుతో ప్రజలను మోసం చేసిన మీరు కాంగ్రెస్ పార్టీని ,ముఖ్యమంత్రి,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విమర్శిస్తే సహించేది లేదు**

**పదేళ్లలో వరంగల్ లో మీరు చేసిన అభివృద్ధి,ఏడాదిన్నర పాలనలో మేము చేసిన అభివృద్ధి చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు**



**తొలి సమయం హన్మకొండ మార్చ్ 13**

ఉద్యమాల పేరుతో ప్రజలను మోసం చేసిన మీరు కాంగ్రెస్ పార్టీని ,ముఖ్యమంత్రి,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విమర్శిస్తే సహించేది లేదని మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంకుస్,మాజీ కార్పొరేటర్ డిన్నా అన్నారు.గురువారం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంకుస్,మాజీ కార్పొరేటర్ డిన్నా పత్రిక సమావేశంలో మాట్లాడారు బి ఆర్ ఎస్ నాయకులు నిన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం లో గానీ,వరంగల్లు జిల్లాలో చేసింది ఏమీ లేదని,ఉద్యమం పేరుతో ప్రజలను మోసం చేశారని,యువతను రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే ప్రయత్నం చేశారని అన్నారు.ఆధారాలు లేని ఆరోపణలు చేయడం సరికాదన్నారు.పదేళ్ల మీ పాలనలో చేసిన అభివృద్ధి,కాంగ్రెస్ ప్రభుత్వం ,గౌ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారి హయాంలో జరిగిన అభివృద్ధి పట్ల మీరు చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.మీరు అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని,కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ,ఇన్నర్ రింగ్ రోడ్డు,కాళోజీ కళాక్షేత్రం,నైం నగర్ బ్రిడ్జి పనులను పట్టించుకున్న పాపాన పోలేదు అంటూ విమర్శించారు.మీ చేతకాని తనం వల్ల 20 ఏళ్లు వెనక్కి వెళ్ళామని అన్నారు.ప్రజల్లో ప్రభుత్వానికి వచ్చిన ఆదరణ చూడలేక పోతున్నారని,ఎమ్మెల్యే నాయిని గారు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళు న్నారని,అభివృద్ధి పనుల్లో తారతమ్యం లేకుండా చేశారని అన్నారు.30 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో నిత్యం ప్రజల పక్షాన నిలిచిన నాయకుడు నాయిని రాజేందర్ రెడ్డి అని అన్నారు.పదేళ్ల మీ పాలనలో చిత్ర హింసలు గురి చేసిన ప్రజల తరపున పోరాటం చేసిన వ్యక్తి ఎవరో అందరికీ తెలుసు అని అన్నారు.డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో పేద ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు.మీరు పార్టీ విజయోత్సవ సభ పెట్టుకోవడంలో మాకు ఎలాంటి అభ్యంతరం లేదని,పదేళ్లలో చేసిన పనులను కూడా వెల్లడించాలని డిమాండ్ చేశారు.

# పట్టుదల ఉంటే ఏ లక్ష్యమైనా సాధించవచ్చు

**మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**

**గ్రూప్-2 పరీక్షలో 25వ ర్యాంక్ సాధించిన ఎస్ఐ శివను సన్మానించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ**

**ఎస్ఐ శివగౌడ్ ను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందనలు**



**తొలిసమయం మహబూబాబాద్ జిల్లా మార్చి 13**

క్రమశిక్షణ, కఠినసాధన, పట్టుదల ఉంటే ఏ లక్ష్యమైనా సాధించవచ్చని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయం లోని గ్రూప్-2 పరీక్షలో 25వ ర్యాంక్ సాధించిన ఎస్ఐ శివను సన్మానించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్గ్రూప్-2 పరీక్షలో ప్రతిభ చూపించి 25వ ర్యాంక్ సాధించిన ఎస్ఐ శివగౌడ్ ను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందించి ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ మహబూబాబాద్ టౌన్ ఎస్సై శివ తన విధులను నిర్వహిస్తూ, చదువుపై ఆసక్తి కనబరచి ఉన్నతర్యాంక్ సాధించడం, ఇతర పోలీస్ అధికారులకు ప్రేరణగా నిలుస్తుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ శ్రీనివాస్, ఐటీసెల్ సిఐ నరేందర్, ఎస్ బి సిఐ చంద్రమౌళి, డీసీఆర్బి సిఐ సత్యనారాయణ, టౌన్ సీఐ దేవేందర్, ఆర్ఐలు నాగేశ్వర్ రావు, అనిల్, పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

**- సంప్రదాయ పద్ధతుల్లో హెూలీ జరుపుకుందాం - ఎస్సై కుశ కుమార్**

**- మద్యం సేవించి వాహనాలు నడప వద్దు - హెూలీ పండుగ సందర్భంగా మండల ప్రజలకు పలు సూచనలు**

**తొలిసమయం కొత్తగూడ మండల ప్రతినిధి ఏజాజ్ అలీ మార్చి 13**




సంప్రదాయ పద్ధతుల్లో హెూళి జరుపుకుందామని కొత్తగూడ మండల ఎస్సై కుశ కుమార్ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. హెూలీ పండుగ సందర్భంగా కొత్తగూడ మండల ప్రజలకు పలు సూచనలు చేస్తూ సహజ సిద్ధమైన రంగులను వినియోగిస్తూ హెూలీ పండుగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, ముఖ్యంగా ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడప వద్దని, హెూలీ అనంతరం యువత స్నానల కోసం శివారు ప్రాంతాల్లోని చెరువులు, లోతట్టు ప్రాంతాలకు వెళ్ళవద్దని, ఒక వేళ వెళ్ళాసివస్తే తగు జాగ్రత్తలను పాటించాలని, ప్రధానముగా బహిరంగ ప్రదేశాల పై, అనుమతి లేకుండా వ్యక్తులపై, మహిళలు, యువతులు,వాహనాలపై రంగులు చల్లడం బైకుల పై, కార్లల్లో గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై చర్యలు తప్పవని, హెూలీ పండుగను సజావుగా జరుకునేందుకు మండల వ్యాప్తంగా ముమ్మర పెట్రోలింగ్ నిర్వహించ బడుతుంది అని ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిపై పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో కానిస్టేబుల్ లు ప్రశాంత్, భరత్, కిషోర్, ఈర్య నాయక్ పాల్గొన్నారు.

# స్కానింగ్ సెంటర్‌కు షోకాజు నోటీసు జారీ

**రికార్డుల నిర్వహణ సరిగా లేనందున షోకాజు నోటీసు**

**ధరల పట్టికను వాడుక భాషలో అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలి**

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మురళీధర్ హెచ్చరిక**

**మహబూబాబాద్ పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులను, స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ**



**తొలిసమయం మహబూబాబాద్ జిల్లా మార్చి 13**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మురళీధర్ నేతృత్వంలో మహబూబాబాద్ పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులను, స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పట్టణంలోని ఆయుష్ హాస్పిటల్ ను పరిశీలించినప్పుడు ఆసుపత్రిలోని రికార్డులను నిర్వహణ సక్రమముగా చేయాలని రికార్డ్ లను రెండు సంవత్సరాల వరకు భద్రపరచాల్సి ఉంటుందని తెలిపారు. ఆరోగ్య హాస్పిటల్ స్కానింగ్ సెంటర్ ను పరిశీలించినప్పుడు రికార్డుల నిర్వహణ సరిగా లేనందున షోకాజు నోటీసు జారీ చేస్తున్నట్లు, అనంతరం శారద నర్సింగ్ హెూంను తనిఖీ చేశారు. అంతే కాకుండా ప్రైవేట్ హాస్పిటల్లో నిర్వాహకులు వారు అందించి సేవలకు సంబంధించిన ధరల పట్టికను వాడుక భాషలో అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలని, ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ను కూడా ప్రదర్శించాల్సి ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు, ఎల్డి కంప్యూటర్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల పక్షాన పోరాడేది ఎర్ర జెండా

**ఈ ప్రాంతాన భూములు పంచిన చరిత్ర సిపిఐ : సారయ్య**




**తొలిసమయం, ఇల్లందు. మార్చ్ 13**

ఇల్లందు పట్టణ సిపిఐ 15 శాఖ మహాసభ, ప్రసాద్ అధ్యక్షుడు జరిగింది. భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ )15 శాఖ మహాసభ నిర్వహించి నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు %ఎ% సారయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టులు విశాలా దృక్పథం కలిగి ఉంటారని, సిపిఐ పార్టీ భారతదేశంలో ఉద్భవించి 100 సంవత్సరాలు అయిందని, ఇప్పటివరకు భారతదేశంలో ఏ పార్టీకి ఇంత చరిత్ర కలిగి లేదని, ప్రజలతో మమేకమై అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి తెలంగాణ సాయుధ రైతన్న పోరాటకాలం లో 10 లక్షల ఎకరాల భూస్వాముల భూములను పేదలకు పంచిపెట్టిందని, మన ప్రాంతంలో సిపిఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు ప్రజా ఉద్యమాలు నిర్వహించి పేద ప్రజలకు భూములు పంచిపెట్టి వ్యవసాయ కూలీలు రైతాంగ పోరాటాలు నిర్వహించిన ఘన చరిత్ర సిపిఐ అని కొనియాడారు, తరువాత కాలంలో ఎత్తుగడల పేరుతో ఎర్రజెండా పేరుతో కొన్ని సంస్థలు ఏర్పడిన... అవి చివరకు ఒక్కటి కావలసిన అవసరం ఉందని పేద, మధ్యతరగతి ప్రజలు అనేక రకాల సమస్యలతో సతమతమవుతున్నారని వారు తరపున పోరాడి సమస్యలను పరిష్కరించేందుకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. సభలో నూతన శాఖ పదమూడు మందినిసభ్యులను ఎన్నుకున్నారు, శాఖ కార్యదర్శిగా ప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, సహాయ కార్యదర్శిగా బోడ రవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, మాజీ వైస్ చైర్మన్ బాస శ్రీనివాసరావు, కౌన్సిల్ కుమ్మరి రవీందర్, బుల్లి కొమరయ్య,ప్రసాద్, షేక్ వలి, చెరుకు సారయ్య, ఎస్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా అధ్యక్షులు కమటం చంద్రకళ, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు పట్టణ, సబ్ డివిజన్ ప్రజలందరికీ హెూలీ,రంజాన్ పండుగ శుభాకాంక్షలు.

**ఇల్లందు సబ్ డివిజన్ పోలీస్ అధికారి, చంద్ర భాను**



**తొలిసమయం, ఇల్లందు. మార్చి 13** హెూలీతో పాటు రంజాన్ పండుగ కూడా ఉన్నందువలన ఎవరికి ఎటువంటి ఆటంకం లేకుండా ప్రజలందరూ హెూలీ పండుగను ఆనందోత్సవంతో సంతోషకరదాయంతో హెూలీ పండుగ జరుపుకోవాలని కోరుకుంటున్నాము రేపు జరుపుకునే హెూలీ పండుగ అనంతరము గ్రామాలలో ఉండే చెరువులలో గాని కాలువలు దిగి స్నానం చేసే విద్యార్థులకు యువకులు జాగ్రత్తలు తీసుకొని స్నానం చేయవలసిందిగా కోరుచున్నాము,రంగులు చల్లుకునే వ్యక్తులు నాయకులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరుకుంటున్నాను ప్రజలందరికీ హెూలీ శుభాకాంక్షలు

## మరోమారు ప్రయోగం విఫలం

**సునీతా విలియమ్స్‌కు విషమ పరీక్ష**

**వాషింగ్టన్,మార్చి13** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన భారత అమెరికన్ వ్యోమగామి సునీతా విలియమ్స్‌కు మరోసారి నిరాశే ఎదురయింది. తొమ్మిది నెలలుగా ఐఎస్ఎస్‌లో ఉంటున్న ఆమె భూమి మీదికి రావడం మరింత ఆలస్యమయ్యేలా ఉంది. ఐఎస్ఎస్ నుంచి సునీతతోపాటు బచ్ విల్మోర్‌ను భూమిపైకి తీసుకొచ్చేందుకు నాసా-స్పేస్ ఎక్స్ సంయుక్తంగా చేపట్టిన క్రూ 10 మిషన్‌లో భాగంగా గురువారం జరగాల్సిన ప్రయోగం వాయిదాపడింది. అమెరికాలోని ఎ÷-లోరిడా నుంచి నలుగురు వ్యోమగాములతో ఫాల్కన్ 9 రాకెట్ బయలుదేరేందుకు క్రూ 10 మిషన్ సిద్ధమైంది. అయితే చివరి నిమిషంలో సాకేంతిక సమస్య తలెత్తడంతో ప్రయోగం నిలిచిపోయింది. హైడ్రాలిక్ సిస్టమ్‌లో సమస్య రావడంతో దీనిని ఆపేసినట్లు నాసా వెల్లడించింది. శుక్ర లేదా శనివారాల్లో ఈ ప్రయోగాన్ని తిరిగి నిర్వహించే అవకాశం ఉన్నట్లు ప్రకటించింది. కాగా, షెడ్యూల్ ప్రకారం ఈ ప్రయోగం మార్చి 25న జగాల్సి ఉంది. అయితే నాసా దానిని ముందుకు జరిపినా.. అది వాయిదాపడింది. క్రూ-10 ద్వారా కొత్త బృందం ఐఎస్ఎస్‌కు చేరుకోగానే.. స్పేస్ఎక్స్‌కు చెందిన డ్రాగన్ క్యాప్సూల్ ఎండీవర్ ద్వారా సునీత, విల్మోర్‌లు భూమిమీదకు తిరిగి రానున్నారు. టెస్ట్ మిషన్ కోసం బోయింగ్‌కు చెందిన స్టార్‌లైనర్ అంతరిక్ష నౌకలో విలియమ్స్, విల్‌మోర్ 2024, జూన్ 5న అంతరిక్షంలోకి వెళ్లారు. ఎనిమిది రోజుల తర్వాత వారు భూమి మీదకు తిరిగి రావాల్సి ఉంది. అయితే స్టార్‌లైనర్ స్పేస్ క్రాఫ్ట్.. ఐఎస్ఎస్‌ను చేరుకోగానే సమస్యలు తలెత్తాయి. అందులోని ప్రొపల్షన్ సిస్టమ్‌లో లీకులు ఏర్పడటం, థ్రస్టర్స్ మూసుకుపోవడంతోపాటు హీలియం కూడా అయిపోయింది. ఈ నేపథ్యంలో వ్యోమగాములను ఈ నౌకలో తిరిగి భూమిపైకి తీసుకురావడం సురక్షితం కాదని ఆగస్టు నెలాఖరు నాటికి నాసా ఒక నిర్ణయానికి వచ్చింది. దీంతో వ్యోమగాములు లేకుండా బోయింగ్ స్టార్ లైనర్ 2024, సెప్టెంబర్ 7న క్షేమంగా భూమికి తిరిగి వచ్చింది. అప్పటి నుంచి సునీత, విల్‌మోర్ అంతరిక్ష కేంద్రంలోనే ఉండిపోయారు.

## భారతీయ సంస్కృతిలో అనేక పండుగలు

**హోళీపండగకు ప్రత్యేక స్థానం**

**హైదరాబాద్,మార్చి13:** హోళీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేకమైన స్థానం కలిగి ఉంది. ఇది రంగుల పండుగ మాత్రమే కాకుండా.. అనేక పురాణ కథలతో ముడిపడి ఉంది. కామదహనం, హోళికా దహనం, రాధాకృష్ణుల రంగుల ఆటలు ఈ పండుగకు ప్రాముఖ్యతను పెంచాయి. హోళీ సామాజిక ఐక్యత, ఆనందం, సంప్రదాయాలను వ్యక్తపరిచే పండుగగా నిలుస్తుంది. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగల్లో మరో ముఖ్యమైన పండుగ. హోలీ అంటే రంగుల పండుగ. ఫాల్గుణ మాసం శుక్లపక్ష పౌర్ణమి నాడు హోలీ పండుగను జరుపుకుంటారు. పౌర్ణమి రాత్రి హోలికా దహనం చేస్తారు. మరునా ఒకరిపై ఒకరు రంగులు జల్లుకుంటూ ఉత్సాహంగా హోలీ వేడుకలను ఆస్వాదిస్తారు. దీనిని ధూలేడి పండుగ అని అంటారు. హోలీ పండుగ అంటేనే ఉత్సాహభరితమైన పండుగ. 'రంగుల పండుగ'. చిన్నా పెద్దా అంతా దేశవ్యాప్తంగా ఎంతో ఘనంగా జరుపుకునే పండుగల్లో హోలీ కూడా. వసంతం రాకను తెలియ చెప్పే పండుగ. భారతదేశం వ్యాప్తంగా హోలీని గొప్పగా జరుపుకుంటారు. ఒక్కోప్రాంతంలో ఒక్కోలా దీనిని చేసుకుంటారు. శ్రీకృష్ణుని జన్మస్థలమైన మధుర, బృందావనంలో హోలీకి ప్రత్యేక ప్రాధన్యత ఉంది. ప్రధానంగా అన్ని చోట్ల రంగులతో వేడుక చేసుకుంటారు.హోలీ రోజున ఒకరిపై ఒకరు రంగులు చల్లుకోవడం తెలిసిందే. హోలీ రోజు రంగులను అందరు చల్లుకోరు. ముఖ్యంగా సోదర బంధం కలిగిన వారు ఒకరికొకరు చల్లుకోరు, తోడబుట్టిన వారిపై రంగులు చల్లరు. ఈ రంగు చల్లడం అనేది బావా మరదల్లు, వరస అయ్యే వారితోనే రంగులాట ఆడతారు. అయితే స్నేహితులకు, పరిచయం లేని వారికి కూడా ఈ రంగులు చల్లవచ్చు. పర్యావరణానికి, మన చర్మానికి ఎలాంటి హాని జరగకుండా ఉండాలంటే సేంద్రీయ, సహజమైన రంగులు ఎంచుకోవడం ఉత్తమం. అలాగే స్నేహితులతో హోలీ ఆడేటపుడు అప్రమత్తంగా ఉండాలి.

## కామదహనంపై తమిళుల వింత ఆచారం

**మధురలో ప్రత్యేక పూజలు**

**హైదరాబాద్,మార్చి13:** మనిషిని మహోనీయుడిగా మార్చే మహ 'కామ దహనం' మహత్తరశక్తి మనస్సుకు ఉంటుంది,ఆ మనస్సుని అధీనంలో పెట్టుకోవడం కేవలం మనిషికే ఉంటుంది'. మనిషి మనస్సును,శరీరాన్ని ఆధీనంలో పెట్టుకో గలిగిన వారు మనుషులలో మహోనీయులౌతారు. ఫాల్గుణ శుద్ధ పూర్ణిమను దక్షిణాదిలో 'కామ దహనం' అనీ, మన తెలుగువాళ్లు 'కాముని పున్నమ' అనీ అంటారు. తమిళులు 'కామన పండక్కయ్' అంటారు. అలాగే, 'పంగుని ఉత్తిరమ్' అని కూడా పిలుస్తారు.

# జనాభా పెరుగుదల...దుర్మార్గపు ఆలోచన !

రాజకీయ నాయకుల ఆలోచనలు..వారి చర్యలు ఎంత ప్రమాదకరంగా ఉంటాయో తాజాగా జరుగుతున్న ఉదంతాలే నిదర్శనం. ముఖ్యంగా తమిళనాట డిఎంకె చేస్తున్న విన్యాసాలు జుగుప్సను కలిగిస్తున్నాయి. దీనికి కొన్ని రాజకీయ పార్టీలు వంతపాడుతున్నాయి. వీరి ఆలోచనలను ప్రథమంగా ప్రజలు పాతరేయాలి. హోళీ సందర్భంగా వీరి దురాలోచలనను తగలబెట్టాలి. వారి దుర్మార్గాలపై రసాయన రంగునీళ్లు చల్లాలి. అవసర మైతే ఎక్కడిక్కడే నిలదీయాలి. రాజకీయ పార్టీలు తమ స్వప్రయోజనాల కోసం ఎంతకైనా తెగిస్తారని గుర్తించాలి. ఇందులో ఒకటి నియోజకవర్గాల పునర్విభజన...మరోటి జనభా పెరుగుదల. వీటితో పాటు హిందీ వ్యతిరేకత. జనాభా పెరుగుదల గురించి రాజకీయ పార్టీలు విపరీత వ్యాఖ్యలు చేస్తున్నాయి. ఇప్పటికే జనవిస్ఫోటనంతో దేశంలో ఆకలి, దరిద్రాలను అనుభవిస్తోంది. ఉన్న జనానికే సౌకర్యలు లేవు. ఉద్యోగాలు లేవు. ఉపాధి లేదు. దేశం వీరిని భరించే స్థితిలో లేదు. ఈ సమయంలో జనాభా నియంత్రణ గురించి మాట్లాడాల్సిన రాజకీయపార్టీలు తమ సీట్ల రాజకీయ కోసం జనాభాను పెంచాలన్న ప్రతిపాదనతో వస్తున్నాయి. విజినరీ చంద్రబాబు కూడా జనాభా గురించి మాట్లాడుతున్నారు. మరి ఆయన తనయుడు ఒక్కరినే ఎందుకు కన్నారో చెప్పాలి. జనాభా కారణగా పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు తగ్గుతాయన్న భయంతో జనాభా పెరగాలన్న డిమాండ్‌ను డిఎంకె చేపట్టింది. వీరీ సీట్ల కోసం జనం త్యాగాలు చేయాలి. పిల్లలను కని రోడ్డున పడేయాలి. వారేమైనా ఫర్వాలేదు. వీరికి మాత్రం సీట్లు పెరిగితే, సీట్లతో రాజకీయ పదవులను అనుభవించవచ్చు. ఇదీ వీరి రాజకీయం. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి ఉండదు. జనాభా పెరుగుదల అన్నది భారత్‌ను ఎంతగా దెబ్బతీస్తున్నదో తెలుసుకోలేని మూర్ఖ రాజకీయ నేతలు మనకు దాపురించారు. ఈ విషయాల్లో తమిళనాడులోని డిఎంకె రచ్చ చేస్తోంది.పిల్లలను కనండి అంటూ తండ్రీ కొడుకులు స్టాలిన్, ఉదయనిధులు ఢంకా బజాయిస్తున్నాయి. ఎందుకంటే మరోమారు అధికారంలోకి రావాలంటే రచ్చచేయాలి. అందుకే ఏడాది ముందునుంచే పక్కా ప్రణాళికతో రచ్చను మొదలు పెట్టారు. దానిని డిఎంకె తమిళనాడు నుంచి ఢిల్లీ వరకు తీసుకుని వెళ్లింది. ప్రధానంగా హిందీ వ్యతిరేకతను పరిశీలిస్తే.. ప్రజలు తమిళం తప్ప ఇతర భాషలు నేర్చుకుంటే ఎక్కడ తమ పీఠాలు కదులుతాయో అన్న భయం ముందు నుంచీ వీరికి ఉంది. తమిళనాడులో హిందీని ప్రవేశించకుండా చేయడంలో వీరి ఉద్దేశం అదే. ప్రజలు హిందీ నేర్చుకుంటే ఎక్కడ జాతీయ రాజకీయాల ప్రభావంలో పడిపోతారో అన్న భయమే వీరి హిందీ వ్యతిరేకతకు కారణం. విద్యార్థి దశ నుంచే ఇంగ్లీష్, హిందీ లాంటి భాషలు నేర్చుకుంటే దేశంతో పాటు, ప్రపంచాన్ని చుట్టి రావాచ్చు. దేశంలో సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకునే వీలుంటుంది. కానీ దీనిని వ్యతిరేకించడం ద్వారా ప్రజలను తమిళానికే పరిమితం చేయాలన్న దుర్మార్గపు ఆలోచన డిఎంకెదని చెప్పడంలో తప్పులేదు. ఎన్ని భాషలు నేర్చుకుంటే అంతమంచిదని తాజాగా రాజ్యసభ ఎంపి సుధామూర్తి చేసిన వ్యాఖ్యలు కనువిప్పు కావాలి. అలాగే ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కూడా పలు సందర్భాల్లో లోక్‌సభ వేదికగా హిందీవ్యతిరేకతపై తమిళ పార్టీలను ఏకిపారేశారు. నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు ముమ్మరం చేస్తున్న కొద్దీ ఈ పక్రియపై వివాదాలు సృష్టించే పనిలో డిఎంకె పడింది. కేవలం సీట్ల గురించి మాట్లాడితే బాగోదని జనాభా తగ్గుదల, హిందీ వివాదాన్ని డిఎంకె నెత్తికెత్తుకుంది. ఇప్పటికే 140 కోట్లు దాటిన భారత జనాభా ఇంకా పెరగాలి. సీట్లు పెరగాలి. తాము మాత్రమే అధికారంలో ఉండాలి అన్న ధోరణిలో రాజకీయ పార్టీల విన్యాసాలు ఉన్నాయి. దేశాన్ని కులాల వారీగా విభజించే పనిలో కాంగ్రెస్ పడింది. జనాభా పేరుతో డిఎంకె, టిడిపిలు విపరీత విన్యాసాలు మొదలు పెట్టాయి. పునర్విభజన వల్ల తీవ్రంగా నష్టపోయే దక్షిణాది రాష్ట్రాలేనని ఓ పసలేని వాదనను తెరపైకి తెచ్చారు స్టాలిన్. అఖిలపక్ష భేటీకి పిలుపునిచ్చారు. అన్ని పార్టీల నేతలకు, ముఖ్యంగా దక్షిణాది నేతలకు లేఖలు రాసారు.ఈ క్రమంలో తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక ముఖ్యమంత్రులు పునర్విభజన విధివిధానాలను తప్పుబడుతూ, జనాభా ప్రాతిపదికన కాకుండా దేశ ఆర్థికాభివృద్ధిలో తమ తమ రాష్ట్రాల భాగస్వామ్యం ఆధారంగా పునర్విభజన జరగాలంటున్నారు. ఇటీవల కేంద్ర హోంమంత్రి.. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాదిన ఒక్క సీటు కూడా తగ్గదని చెప్పారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, రాజ్‌నాథ్ సింగ్ కూడా ఇదే చెప్పారు. అయితే వీరి బాధ ఇది కాదు. రచ్చ చేయడం ద్వారా ప్రజల్లో ఇమేజ్ పెంచుకునే ఆలోచనలో డిఎంకె ఉంది. గతంలో రాహుల్ రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకుని, రాజ్యాంగానికి ముప్పు వాటిల్లిందని ఊరూవాడా తిరిగారు. జనాభా ప్రాతిపదికన జరిగే పునర్విభజన వల్ల తీవ్రంగా నష్టపోయేది దక్షిణాది రాష్ట్రాలే కనుక ఇప్పటినుంచి పిల్లలను కనాలని డిఎంకె ఇచ్చిన పిలుపును టిడిపి కూడా అందుకుంది. ఎపిలో ఉన్న వనరులతో అభిశృద్ధి చేయలేక గతంలోనే జగన్ చతికిల పడ్డారు. ఉన్న డబ్బును పెన్షన్లకే వెచ్చిస్తున్నారు. ఇదే పెద్ద పానా విజయంగా ప్రచారం చేసుకుంటున్నారు. ఈ దశలో జనాభా పెంచాలని చంద్రబాబు లాంటి విజినరీనేత మాట్లాడడం ఆశ్చర్యంగా ఉంది. జనాభా ప్రాతిపదికన ఓ సీటు తగ్గితే కొంపలేం మునుగుతాయి. కుటుంబ నియంత్రణపై గతంలో దక్షిణాది రాష్ట్రాలు చేసిన కృషి వల్ల జనాభా తగ్గిందని అంటున్నారు. ఇదే నిజమైతే..ఉత్తరాదిలో కూడా ఇలాగే చేయాలని డిమాండ్ చేయాలి. ఉత్తరాదిలో కూడా జనాభా నియంత్రణ చర్యలకు చంద్రబాబు సూచనలు చేయవచ్చు. కుటుంబ నియంత్రణపై కేంద్రంలోని పెద్దలు గతంలో ఇచ్చిన ఆదేశాలను తూచ తప్పక పాటించి, జనాభా పెరుగుదలను నియంత్రించేచేలా చేయాలి. ఇప్పుడున్న దేశానికి ఇంత జనాభా అసవరం లేదని గుర్తించాలి. జనాభాతో సీట్లు దక్కించుకునే దుర్మార్గపు ఆలోచన వియరమించి జనాభా నియంత్రణకు పూనుకోవాలి. దేశవ్యాప్తంగా ఇది అమలు కావాలి. హిందీ వ్యతిరేకేతను డిఎంకె వీడాలి. ఇలాంటి దుర్మార్గపు ఆలోచనలు చేస్తున్న పార్టీలకు ప్రజలు సమయం చూసి బుద్ధి చెప్పకపోతే నష్టపోయేది మనమేనని గుర్తించాలి.

# అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాటల యుద్ధం

**- బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల విమర్శలు, ప్రతివిమర్శలు**
**- సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ మండిపాటు**
**- సీఎం క్షమాపణలు చెప్పాలని డిమాండ్**

**హైదరాబాద్,మార్చి13:** అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం నడిచింది. స్టేచర్ అంశంపై ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. రేవంత్ రెడ్డిపై ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదంటూ హస్తం నేతలు హెచ్చరికలు జారీ చేశారు. సీఎం రాష్ట్రానికి పెద్దన్న లాంటి వారని కాంగ్రెస్ నేతలు తెలుపగా.. రేవంత్ రెడ్డిని పిచ్చికుక్కలతో పోల్చారు బీఆర్ఎస్ శ్రేణులు. ఇంతకీ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎవరెవరు ఏం మాట్లాడాలో ఇప్పుడు చూద్దాం.

**కేటీఆర్ హుందగా మాట్లాడాలి : ఆది శ్రీనివాస్**



కేటీఆర్ హుందగా మాట్లాడాలని రాజకీయాల్లో హుందగా నడుచుకుంటేనే బాగుంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. స్టేచర్ గురించి ముందు మాట్లాడింది కేటీఆర్ అని.. సీఎం పదవి కంటే స్టేచర్ ఇంకేమైనా ఉంటుందా అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. "కేటీఆర్ మీకు నాయకుడు కావొచ్చు కానీ సీఎం రాష్ట్రానికి పెద్దన్న లాంటి వారన్నారు. తెలంగాణలో సీఎం పదవి కంటే ఇంకేమి స్టేచర్ ఉండదని స్పష్టం చేశారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితవుపలికారు. కేసీఆర్ కుటుంబంలో నలుగురు పదవులు తీసుకొని వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అందుకే ప్రజలు మీ స్టేచర్‌ను దింపి... సీఎంగా రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారన్నారు. 'హరీష్ రావు మీ నోరును అదుపులో పెట్టుకోండి. ఇష్టనుసారంగా మాట్లాడితే ఇక్కడ ఎవరు చూసుకుంటూ ఊరుకోరు.. 10 ఏళ్లు పందికొక్కులాగా రాష్ట్రాన్ని దోచుకున్న మీరు మాట్లాడుతున్నారా. ఈ రోజు 18 గంటలు కష్టపడి సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు జాగ్రత్తగా మాట్లాడాలి" అని ఆది శ్రీనివాస్ హెచ్చరించారు.

**సీఎంను అగౌరవపర్చే విధంగా హరీష్‌రావు మాటలు : బీర్ల ఐల్లయ్య**

హరీష్‌రావు ముఖ్యమంత్రి కుర్చీని అగౌరవపరిచే విధంగా మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న గవర్నర్ ప్రసంగం అడ్డుకునే ప్రయత్నం చేశారని.. తెలంగాణ ప్రజానీకం గమనిస్తోందని తెలిపారు. ప్రజా ప్రతినిధుల్లా కాకుండా పందికొక్కుల్లా వ్యవహరిస్తున్నారంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యం, గవర్నర్, ముఖ్యమంత్రి అంటే బీఆర్ఎస్‌కు విలువలేదన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిని నిలబెట్టే స్థాయి లేని వారు ముఖ్యమంత్రి గురించి మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. వీళ్ళు పది సంవత్సరాలు చేయని అభివృద్ధిలో 15 నెలల్లో చేస్తే తల ఎక్కడ పెట్టుకోవాలో తెలుస్తలేదన్నారు. 'మీలా దొంగ దీక్షలు చేయలేదు. పెట్రోల్ దొరికినా అగ్గిపెట్టె దొరకలేదు అనే విధంగా మేము చేయలే. ప్రజల ఆదరణ చూసి ఓర్వలేక చిల్లర రాజకీయాలు చేస్తున్నారు.. నోరు అదుపులో పెట్టుకో. మీ బలుపు, వాపు మీ దగ్గరే పెట్టుకోండి. హరీష్ రావు తస్మాత్ జాగ్రత్త బిడ్డ. నిన్ను గ్రామాల్లో తరిమికొట్టే రోజులు ముందు ఉన్నాయి. మీరు చేసిన తప్పులు, అప్పులు సరిదిద్దుకుంటూ వస్తున్నాం. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చాం. ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. ఇది చూసి ఓర్వలేకే దిగజారుడు రాజకీయాలు. ఈరోజు రాష్ట్రం దివాలా తీయడానికి కారణం మీ మామ అల్లుళ్లు. సిగ్గులేకుండా ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రతిపక్ష హెూదా నిర్వహించలేని పరిస్థితుల్లో ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హరీష్ రావు క్షమాపణలు చెప్పాలి' అంటూ ఐలయ్య డిమాండ్ చేశారు.

**సీఎం పదవి పరువుతీస్తున్న రేవంత్ : పాడి కౌశిక్ రెడ్డి**



ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతూ సీఎం పదవి రేవంత్ రెడ్డి తీస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి అన్నారు. ఇలానే మాట్లాడితే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని ఇబ్బందులు పెడుతోందన్నారు. 4వేల పెన్షన్ వస్తుంది అనుకుంటే ఇప్పుడు 4 ఎకరాల పంట ఎండిపోతుంది అనుకోలేదని చిన్నపిల్లవాడు చెప్తుంటే గుండె తరుక్కుపోతుందన్నారు. పంటలు ఎండిపోతుంటే కనీసం నీళ్లు ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో వచ్చిన కరెంటు, రైతుబంధు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ మీద ఉన్న కక్ష్యతోనే పంటలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెడుతోందన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో పంటలు ఎండిపోయి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నీళ్లు వదలకపోతే రైతులను తీసుకొని తాను రోడ్డెక్కుతా అని హెచ్చరించారు. కేసీఆర్ కంటే గొప్ప పాలన చేసే ప్రయత్నం చేయాలి కానీ ఇలాంటి పరిస్థితులు రాకూడదన్నారు. 15 నెలల స్కాంగ్రెస్ పాలన.. 15 నెలలు 15 స్కాములు జరిగాయన్నారు. ఈ స్కాంగ్రెస్ పాలలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి హెూదాలో రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న తీరును ప్రజలు చూస్తున్నారన్నారు. 10 సంవత్సరాల పాలనలో తెలంగాణ అభివృద్ధిని దేశానికి చూపెట్టారు కేసీఆర్ అని అన్నారు. సిగ్గు, శరం లేకుండా కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి విమర్శిస్తున్నారని మండిపడ్డారు. సభా ప్రతిపక్ష నేత చావు కోరుతున్నారన్నారు. వందల మంది ఎల్ఓపీ లీడర్లు అయ్యారు కానీ ఎవరు కూడా చావును కోరుకోలేదన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101